| | |
|---|---|
| **Date:** 23.5.2021 | **Publication:** Andhra Prabha |
| **Page no.:** 7 | **Edition:** Hyderabad |
| **Headline:** Easy Guide on Motor Insurance Claims | |

# వాహన బీమా క్లైయిమ్..
# ఈజీగా చేసేయండిలా

- మోటార్ వాహనాల క్లైయిమ్ కోసం సులభంగా గైడ్
- బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ టీపీ రామలింగం





**న్యూఢిల్లీ :** మోటారు వాహనాలు మన జీవితాల్లో భాగమయ్యాయి. నిత్య జీవనంలో వాహనాలపై ఎక్కువగా ఆధారపడుతున్నాం. కరోనా మహమ్మారి సంక్షోభ సమయంలో ప్రజలు ప్రజారవాణా, క్యాబ్ సర్వీసుల వినియోగాన్ని బాగా తగ్గించారు. సురక్షితం కాదనే ఉద్దేశ్యంతో వాటిపై ఆధారపడేందుకు ఇష్టపడలేదు. ఈ ప్రభావంతో వ్యక్తిగత వాహనాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. సొంత వాహనం ఉన్నవారి కి బహుశా... సమగ్ర బీమా కవర్ లేదా కనీసం చట్టప్రకారం తప్పనిసరయిన థర్డ్ పార్టీ కవర్‌ను కలిగి ఉండివుంటారు. ఎక్కువ సంఖ్యలో ప్రజలు సొంత వాహనాలను కొనుగోలు చేయడం వల్ల మోటార్ బీమా ఎక్కువగా కొనుగోలు చేస్తున్న బీమా పథకంగా మారింది. దీని పర్యవసానంగా ప్రతి ఏడాది అధిక సంఖ్యలో క్లైయిమ్‌లు వస్తున్నాయి. అయితే ఎక్కువ మంది తొలి మోటార్ క్లైయిమ్ చేసినప్పుడు అవగాహన లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. మోటార్ బీమా క్లైయిమ్‌ల గురించి అర్థం చేసుకోవడలో ఉపయుక్తంగా ఉండేందుకు ఈ కింద వివరాలను తెలుసుకోండి...

## క్లైయిముల రకాలు..

మోటారు బీమా క్లైయిములు విలక్షణంగా రెండు వర్గాలు వర్గీకరించబడ్డాయి. నగదు రహిత క్లైయిములు, రీయింబర్స్‌మెంట్(పునఃస్థాపన) క్లైయిములు.

## నగదు రహిత క్లైయిములు

నగదు రహిత క్లైయిముల కింద వాహనానికి కలిగిన నష్టానికి , దానికి తదుపరి మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఏర్పడితే.. అలాంటి సందర్భాలలో ఖర్చులకు డబ్బులు భరించాల్సిన అవసరం ఉండదు. మరమ్మత్తుకు అయిన ఖర్చును బీమా చేసిన వారు(ఇన్స్యూరర్) నేరుగా దాని నెట్‌వర్క్ గ్యారేజీకి చెల్లిస్తారు. ఖాతాదారుగా మీరు, డిప్రిసియేషన్ మరియు డిడక్టిబుల్‌ని మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. కారు వయస్సు, భాగాన్ని డిప్రిసియేషన్ శాతం మారుతూ ఉంటుంది. బీమా కవరు మొదలయ్యే ముందు బీమా ఉన్నవారు చెల్లించవలసిన డబ్బును డిడక్టబుల్ అని అంటారు. మొత్తం మీద చూస్తే.. నగదు రహిత సెటిల్మెంట్ పాలసీదారునికి హాయిగా, చీకుచింతా లేకుండా జరిగే ప్రక్రియ.

## రీయింబర్స్‌మెంట్ క్లైయిములు

రీయింబర్స్‌మెంట్ క్లైయిముల కింద.. మీ వాహనానికి ఏదైనా నష్టం జరిగితే గ్యారేజీ ఎక్కడైనా మీరు మీ వాహనానికి మరమ్మత్తు చేయించుకోవచ్చు(నెట్‌వర్క్ గ్యారేజీ బయట). మరమ్మత్తు ఖర్చును మీరు భరించాల్సి వస్తుంది. బీమా చేసిన వారితో రీఎయింబర్స్‌మెంట్ కొరకు క్లైయిములను సమర్పించవలసి ఉంటుంది. మీరు వర్క్‌షాప్ నుంచి మరమ్మత్తు రసీదులు, బిల్లులు అన్నిటినీ తప్పకుండా తీసుకోవాలి. బీమా చేసిన వారు క్లైయిమ్ డాక్యుమెంటు మరియు బిల్లులను సరిచూసి డబ్బులను చెల్లిస్తారు.

## సంఘటన బట్టి మూడు రకాల క్లైయిములు

1. థర్డ్ పార్టీ లయబిలిటీ
2. ఓన్ డ్యామేజ్
3. దొంగతనం

## థర్డ్‌పార్టీ(టీపీ)..

థర్డ్ పార్టీ అనేది ఇండియాలో చట్టప్రకారం.. తప్పనిసరి కవర్‌గా ఉంది. టీపీ ఉద్దేశ్యం - మీ వాహనం నుంచి మూడవ పక్షం వారు దెబ్బను లేదా గాయాన్ని పొంది బాధపడినప్పుడు వారి ద్వారా చేయబడిన క్లైయిముపై కవరేజీని అందజేయడం. మీకు లేదా మీ వాహనానికి ఎలాంటి కవరును టీపీ సెక్షన్ అందజేయదు.

టీపీ సెక్షన్ కింద మీ వాహన వల్ల తలెత్తిన గాయం, చరాస్థికి కలిగిన నష్టం లేదా మరణాన్ని పొందిన మూడవ పక్షం, నష్టపరిహారాన్ని కెయిమ్ చేయవచ్చు. మరణం లేదా గాయమైతే పరిహారంపై పరిమితి దేనిని విధించ లేదు. నష్టపరిహారం డబ్బును న్యాయస్థానం నిర్ణయిస్తుంది. ఒక ప్రమాదంలో మీరు కనుక మూడవ పక్షం అయితే.. మీరు వెనువెంటనే ఎఫ్ఐఆర్‌ని ఫైలు చేయవలసి ఉంటుంది. వాహన సొంతదారుని నుంచి టీపీ బీమా వివరాలను మీరు సేకరించాల్సి ఉంటుంది. మీరు మోటారరు యాక్సిడెంట్ క్లైయిమ్స్ ట్రిబ్యూనల్‌లో(ఎమ్ఏసీటీ) పరిహారానికి ఫైలు చేయవలసి ఉంటుంది. మీరు నివసించే ప్రాంతంలో లేదా ప్రమాదం జరిగిన ప్రదేశంలో మీరు క్లైయిమును ఫైలు చేయవచ్చు.

## డిజిటల్ ప్రక్రియ ద్వారా క్లైయిమ్ ప్రాసెస్

బీమా సంస్థలు డిజిటలైజేషన్ దిశగా వేగంగా ముందుకు సాగుతున్నాయి. వేగంగా క్లైయిమ్‌లను పరిష్కరించడానికి శాస్త్రీయమైన విధానాలను ఉపయోగిస్తున్నాయి. క్లైయిముల పరిష్కారంలో అలాంటి ఒక నూతన ఒరవడిని స్పాట్ సెటిల్మెంట్ అని అంటారు. దీనిని బీమా చేసిన వారి యాప్‌లు లేదా వెబ్‌సైట్ ద్వారా చేయడం జరుగుతుంది. బీమా ఉన్నవారు చేయవలసిందల్లా.. వాహనానికి జరిగిన నష్టాన్ని చిత్రాల రూపంలో క్లిక్ చేయడం, బీమా చేసిన వారి యాప్ లేదా పోర్టల్‌పై అప్‌లోడ్ చేయడమే. బీమా చేసినవారు ఈ చిత్రాలను, డేటా అనలిటిక్ సాధనాలను ఉపయోగించి క్లైయిము డబ్బును లెక్కిస్తారు. బీమా ఉన్నవారికి సమ్మతమైతే... 20 నిమిషాల కన్నా తక్కువ సమయంలో వీటిని పరిష్కరించబడుతుంది. ఇలాంటి వినూత్న పద్ధతులలో బీమా ఉన్నవారు తమ క్లైయిములను అనవసరంగా అటూఇటూ తిరగవలసిన అవసరం లేకుండా సులభంగా పరిష్కరించుకోవచ్చు.

## ఓన్ డ్యామేజీ (ఓడీ)..

మీ వాహనం ప్రమాదం కారణఃగా దెబ్బతింటే ఓడీ క్లైయిములు చేసుకోవాల్సి వస్తుంది. మొదటిగా చేయవలసిన చర్య పోలీసులు, బీమా చేసినవారికి తెలియజేయడం. పోలీసు, బీమా చేసిన వారి సమ్మతి లేకుండా ప్రమాదం జరిగిన చోటు నుంచి మీ వాహనాన్ని కదపకూడదు. ప్రమాద స్థలం నుంచి మీ వాహనాన్ని కదిలించడానికి మీరు సమ్మతిని పొందితే వాహనాన్ని మొదటి స్థితికి తీసుకురావడానికి వర్క్‌షాపును తీసుకుని వెళ్లవచ్చు. బీమా చేసిన వారు నగదు రహితంగా లేదా రీయింబర్స్‌మెంట్ ప్రాతిపదికన డబ్బు చెల్లిస్తారు.

## దొంగతనం..

మీ వాహనం ఎవరైనా దొంగిలిస్తే పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయవలసి ఉంటుంది. బీమా చేసిన వారికి, ఆర్‌టీవోకి దొంగతనం గురించి తెలియజేయవలసి ఉంటుంది. దొంగతనం విషయంలో కనుగొనబడలేదనే రిపోర్ట్, క్లైయిమును పరిష్కరించడానికి తప్పనిసరి. అవసరమైన డాక్యుమెంట్లతోపాటుగా రిపోర్టును మీరు సమర్పిస్తే.. క్లైయిము పరిష్కారానికి బీమా చేసినవారు ప్రక్రియను ప్రారంభిస్తారు.